# 'ఏ' సర్టిఫికెట్

కె. రామలక్ష్మి

నలభై దాటాక పార్వతికి అ న్న అనుమానాలే. "నువు ఉట్టి అను హనాల పుట్ట లాగా తయారయ్యావు పార్వతీ' అని కృష్ణమూర్తి విసుక్కోని రోజు వుండడం లేదు! అతను విసుక్కుంటే పార్వ బాధపడక తప్పదు.

"ఏం చెయ్యమ కృష్ణా! దిగిన పిల్లలున్న తరువాత యిలాంటి యిబ్బందులు తప్పవు!" అనేస్తుంది.

"కాని యిం రికీ యెదిగి! పిల్లలులేరా? అంతమాత్రంచేత పెద్దా ళ్ళు సరదాలన్నీ చంపేసుకుని సన్యాసుల్లాగా బ్ర కుతున్నారా చెప్పు? మా ఆఫీసులో...."

కృష్ణమూర్తి మాట ఎప్పుడూ పూర్తి కానివ్వదు పార్వతి.

"మీ మేనేజరుకి అరవై వస్తుండగా కొడుకు పుట్టాడు" కిసుక్కున నవ్వేస్తుంది పార్వతి. కొంపలో యిదో పెద్ద జోక్ అయిపోయింది. నానిగాడికీ బాబ్జీకి యిలాంటి 'ఎడల్టు' జోకులు అర్థం కా నుకుంటుంది పార్వతి. వాళ్ళముందు నోరు జారకూడదని విడూ.

కృష్ణమూర్తి యిలాంటి మయాల్లోనే 'యెలాంటి పార్వతి యెలా హపాంతరం చెందిందీ' అనుకుంటాడు. చలాగా అల్ట్రా మోడరన్‌గా వుంటూ ఇటు ంచా అటు పెడితే గోళ్ళ పేపు పాడవు కుందనుకునే పార్వతి....భర్త వచ్చేసరికే స్త మారిపోయింది. మంచి చీరలో అప రతీదేవిలా కళ్ళు కుట్టేస్తూంటే—గభాలున గలించుకో బోయిన కృష్ణమూర్తిని "స్టాప్ స్టాప్. చీర వలిగిపోతుంది. మనం బయటికి వెడుతున్నాం మరిచిపోయావా?" అంటూ అంగుళాల దూరంలో ఆపేస్తుంది. "ఇం టివాళ్ళకేనా యింత అందం" అని ఉడుక్కుంటే, అలా చులాగ్గా కౌగలించుకోనిచ్చి – – "ఇంట్లో నీకోసం నా అవతారం వేరేవుం లేవోయ్ పదపద!" అని దాటవేసేది. క పిల్లల రాకతో—కొంపలో భార్యాభర్త సరసాలూ సరాగాలూ ఆల్ మోస్టు దా గపనులుగా మార్చేసింది పార్వతి!

నాలుగైదునెలల నానిగాడిని పక్కలో పడేసుకునే రోజుల్లో కూడా పైన చేయివేయ నిచ్చేదికాదు—నాని చూడ్డా అని! మైగాడ్! ఈ అడాళ్ళకి మతిలేదు! అనుకునేవాడు కృష్ణమూర్తి.

ముగ్గురు పిల్లలు పుట్టినా తొలినాటి కొంచెతనంగాని, వయస్సు తెచ్చిన జాణతనంగాని కొంచెంకూడా తరగని పార్వతి—కృష్ణమూర్తికి—ఎప్పుడూ ఆకర్షణే. ఎప్పుడూ ఆవేదనే.

కాని తల్లుల కళ్ళ పిల్లలే తెరిపిస్తారన్నది నిజం చేశాడు ఓరోజు బాబిగాడు. వాడికో పెద్ద అనుమానం వచ్చింది ఓరోజు. బేబీతో చర్చిస్తూ—

"అసలు మమ్మీ డాడీ ఫ్రెండ్స్ కారు. ఎనిమీస్" అన్నాడు.

పిచ్చి బేబీకి మమ్మీని యెవరేమన్నా ఫరవాలేదుగాని డాడీని ఏమీ అనకూడదు.

"డాడీ మంచివాడే బాబీ, మమ్మీ....ఛీ. పొండి అని స్నేహంగా వుండదు. నేనెన్నో సార్లు చూశాను" అంది నెమ్మదిగా.

వంట గదిలోంచి బయటికి రాబోయిన పార్వతి వాళ్ళ మాటలు చెవిని పడగానే అడుగు ముందుకు వేయలేకపోయింది.

"ఏం చూశావే బాబీ. మా సూరిగారి మమ్మీలేమా...."

వాడి మాట పూర్తికాకుండానే గట్టిగా నవ్వేస్తూ—

"వాడి మొహం, వాడికి మమ్మీ కాదట. వాళ్ళ నాన్న వుంచుకున్నాట్ట. అందుకే దాన్ని మమ్మీ అనడువాడు—అదీ అదీ అంటాడు. నీకా మాత్రం తెలియదా?" అడిగింది పెద్ద ఆరిందాలాగా.

"నాకేం తెలుసూ, నేను వాడితో వెడితే —మీరు పోయి ఆడుకోండి అని గదిలో దూరి తలుపులు వేసుకున్నారు....బేబీ అమ్మకి చెప్పకేం—ఓ సంగతి చెప్తాను...." రహస్యంగా అడిగాడు. ప్రామిస్ అంది బేబీ.

"మేం కిటికీలోంచి చూశాం. వాళ్ళకి తెలియదనుకో. ఛీ, పాడు....మరేం...." పార్వతి గుండెలు దడదడ కొట్టుకున్నాయి. యికపై వాడేం చెప్తాడోనని.

"బాబీ," కోపంగా అరిచింది. ఏం లేదు దానికి మమ్మీ ఎందుకంత గట్టిగా అరిచిందో అర్థంకాలేదు బాబీకి. "ఏం మమ్మీ" అన్నాడు భయంగానే. పిల్లలందరికీ తెలుసు నాన్నతో దెబ్బలాడిన రోజున మమ్మీ ఇలాగే రుసరుసలాడుతూ వుంటుంది ప్రతి చిన్నదానికీ అని.

"మీకు స్కూల్లేకపోతే నాకూ పని వుండదనా వెధవా వెళ్ళు నీళ్ళకి" కసిరింది. బేబీకేసి ఓ దొంగచూపు చూసి బాత్‌రూంకేసి పరుగుతీశాడు.

బేబీ మెల్లిగా తండ్రి కుర్చీ వెనక్కి నడిచింది.

గోముగా తండ్రి మెడచుట్టూ చేతులువేసి గెడ్డం తండ్రి తలకి ఆన్చి "డాడీ!" అంది.

"ఏరా? నీకూ స్కూల్లేదా?" కూతురి తలమీదికి రెండు చేతులూ వేస్తూ అడిగాడు కృష్ణమూర్తి. "పిల్లీ డాడీ! ఈ రోజు మీ ఆఫీసుకి ఎందుకు సెలవు?" అడిగింది.

"రంజానట!" అన్నాడు.

"మాకుండదా? డాడీ నా ఫ్రెండ్ రజియా యింట్లో గొప్ప పండగ చేస్తారట. మనం కూడా రంజాన్ చేసుకుందాం. చక్కటి బట్టలు జిగేల్ మనేవి కుట్టించుకోవచ్చు!" అంది.

"మనకి వుందిగా దీపావళి."

"ఛీ! ఎప్పుడూ టపాకాయలేనా, పట్టు పరికిణీ. బోర్" విసుగ్గా అని ముంగమూతి పెట్టి తండ్రి ముందుకి వచ్చి పాల దగ్గర కూలబడింది.

"పోనీ చెప్పు మరేం చేద్దాం" కుతూహలంగా కూతురి ముఖంలోకి చూస్తూ అడిగాడు కృష్ణమూర్తి.

"మీ గారాలపట్టి ముద్దూ ముచ్చటలకేం గాని ఈపూట అమ్మ వస్తుంది. సయంత్రం మనం ఏదయినా సినిమాకి వెడదాం" అంది పార్వతి.

తల్లి ముఖంలోకి చాలా కోపంగా చూసింది బేబీ. దానికి తల్లిమీద అంత అభిమానం వున్నా అంతకంతా కోపం ప్రతిదానికీ అడ్డు చెప్తుందని "నేనూ వస్తానయితే" అంది.

"అమ్మమ్మ వస్తూంది. చక్కగా కథలు వింటూ ఆడుకోవాలి" అంది పార్వతి.

పొయ్యిమీద పాల కుక్కర్ కూత సెంట్రల్లో రైలు కూతలా వుంది. యింకేం అనకుండానే లోపలికి పరుగెత్తింది పార్వతి.

"డాడీ, రజియా లేదూ దాని అమ్మ కోప్పడితే ఇంకో అమ్మ దగ్గరికి పరుగెడుతుంది. ఈ అమ్మ యివ్వనంటే యింకో అమ్మ దగ్గర తీసుకుంటుంది. మనకీ యింకో అమ్మ వుంటే బాగుండును డాడీ!"

చాలా ఆలోచనలో పడిపోతున్నట్టుంది దాని మాట.

కృష్ణమూర్తి నవ్వుకున్నాడు. 'నీ ఐడియా అమ్మకు చెప్పు బేబీ, ఏమంటుందో...." అన్నాడు.

"అమ్మబాబోయ్.... నే చెప్పను. నువ్వే కొట్టి ఒప్పించు" అంది.

"మమ్మీని కొట్టా?" ఆశ్చర్యంగా అడిగాడు కృష్ణమూర్తి. ఇలాంటి వూహ యీ చిన్నారికెలా తోచిందని అతని అనుమానం.

"అవును. కొట్టకపోతే ఒప్పుకుంటుందా? మొన్న మా స్నేహితురాల్లేదూ...." చేతులు తిప్పుతూ ప్రారంభించింది బేబీ.

"రజియానా?"

"కాదు అదే మీ క్లబ్బులో పేకాడరూ సుబ్బారావుగారు. వాళ్ళమ్మాయి డాడీ.ఆయనకి ఇద్దరు పెళ్ళాలు. మళ్ళీ అప్పుడప్పుడు క్రొత్త ఆంటీలని తెస్తారట.

"బేబీ! యివన్నీ నీకెవరు చెప్పారు?" కాస్త కోపంగా అడిగాడు కృష్ణమూర్తి.కోపం తెచ్చుకోడంలో అర్థం లేదని తెలుసు. కాని యివి పిల్లలు చర్చించుకోతగ్గ విషయాలా అని.

"ఆ అమ్మాయే చెప్పింది డాడీ, పాపం వాళ్ళమ్మ ఏడుస్తుందిటగాని వాళ్ళ నాన్న మాట కాదనదుట. మరి మన మమ్మీ చూడు!"

"ఏం మన మమ్మీకేం?"

"అన్నీ కోపాలే. అన్నీ రహస్యాలే. నీతో మాట్లాడుతుందా? మమ్మల్ని వినివ్వదు....అసలు నీతో...." బేబీ మాట పూర్తిచేస్తే ఏం చేయాలో తెలియని కృష్ణమూర్తి "చూడు బేబీ, మమ్మీకి మీరు ముగ్గురు అంటే ప్రాణంకదా! అందుకే మీకోసం...."

"ఛీ, మొగుడూ పెళ్ళాలు తలుపులేసుకుని గుసగుసలాడుకుంటారు. స్నేహంగా వుంటారు. యింకా...."

"వద్దులే. మమ్మీతో నేను మాట్లాడుతాను...." అనేశాడు కృష్ణమూర్తి.

"డాడీ, సినిమాకి నేను వస్తా....నా స్నేహితులంతా చూశారు."

"ఏది?"

"సత్యం శివం సుందరం దాల్లో లేదూ."


*With the Best Compliments from :*

Phone : 56908

**Sathyam Enterprises**

Opp. Narayanguda Post Office
Narayanguda, Hyderabad-500 029

*Producers of*
Fine Printing types and
Printers' Providers

*Manufacturers of*
Type Metals
and
*Stockists of*
All kinds of Printing Material

"బేబీ అది పెద్దవాళ్ళ సి మా. పిల్లలు చూడకూడదు.

"ఏం లేదు. దాంట్లో చి ్న రూపా జాకెట్టు వేసుకోలేదు. పెద్ద రూపా జాకెట్టు వేసుకోలేదు. ా ని బాయి కన్పించితే హాల్లో ఈలలు వేశారుట. నా ఫ్రెండు చెప్పింది"

కృష్ణమూర్తి ముఖం వురించిపోయింది. ఎటు చూడాలో కూతురికి ఏం చెప్పాలో తెలి పలేదు. 'పార్వతీ!' గట్టిగా కేక వేశాడు.

చేయి కొంగున తుడు ుకుంటూ వచ్చి "ఏం కృష్ణా కాఫీ కావాలా?" అడిగింది.

పొయ్యి వేడికి బుగ్గలు కంది వున్నాయి పార్వతికి. చెదరిన జుట్టు చెవుల వెనక్కుతోసి అ ్టి పెట్టాలని తాపత్రయపడుతోన్న పార్వతి అప్రయత్నంగా కృష్ణమూర్తి ముఖంలోకి చూసింది.

కృష్ణమూర్తి చూపులు పార్వతి ముఖంమీద లేవు. సర్వత్రా చూస్తున్నట్టు వేకెంటుగా వుంద చూపు. అప్రయత్నంగానే పార్వతి పైటచెంగు వరిచేసుకొని కో ంగా చూసింది కృష్ణమూర్తి కేసి. 'ఏమిటా చూపు?' అన్న కసిరిం వుందామె చూపులోనే.

"బేబీ వెళ్ళు మాకాలు ి ికి నూనె రాస్తుంది" అని కూతుర్ని అక్కణ్ణుంచి తరిమేసింది.

"నాకు తలంటువద్దు!" ంటూనే కోపంగా కూర్చున్న చోటు నుంచి లేచింది బేబీ. తండ్రితో చాలా రసవత్తరమైన విషయాలు చర్చించాలనుకుంది. 'కాని ా మమ్మీకి ఉట్టి జెలసీ' అనుకుని లేచ్చక్కాపోయింది. కూతురు గది దాటిపోయేదాకా మాట్లాడలేదు కృష్ణమూర్తి. బేబీ గది దాటగా అతని పెదవులపై చిన్న నవ్వు కళ్ళలోకి కొంచెం వెలుగు వచ్చా యి.

"ఏమిటా చూపు? పి లున్నారనేనా లేకుండా" అంటూనే భర్త కుర్చీ చేతిమీద సుతారంగ కూర్చుంటూ "ఏమిటీ మీ సుపుత్రి మారి పోస్తోంది?" అడిగింది.

"మరి నువ్వు బాధపడ ూడదు" అన్నాడు తీక్షణంగా.

"ఏం ఏ సర్టిఫికేట్ కథ చెప్తూందా?" నవ్వుతూనే అడిగింది.

"నీ కెలా తెలుసు?" ్చర్యంగా అడిగాడు.

"నీ ముఖం చూ స్తేనే తెలిసింది. చెవుల చివర్లదాకా అలా ఎర్రపడిపోతే!" నవ్వింది.

"నీ బేబీ పేరు మార్చే మాలి పార్వతీ. అది సత్యం శివం సుందరానికి వస్తుందిట. దాని స్నేహితులంతా చూశారట."

"వాళ్ళమ్మలకి బుద్ధిలేద . నాకూ లేదా?" కోపంగా అందే గాని బేబీ చిన్న కొడుకూ మా ాడుకోడం విన్న పార్వతి కోపంలో అంత వాడిలేదు!

"పిల్లలా తయారవుత న్నారేం కృష్ణా. నే నెక్కడ ఫెయిల్ అయ్యాము? వాళ్ళకోసం.... నేన ...." నసిగింది పార్వతి.

"నువ్వు నాతోకూడా ానువుగా వుండడానికి వెనకాడేటంత జంకుతున్నావు, అవునా పార తీ. నీ పిచ్చిగాని ఎదిగే పిల్లలదృష్టి వేటిమీద వుంటుందో వాటిమీ నుంచి మళ్లించాలని తాపత్రయపడ్డం శుద్ధ దండుగ. నువ్వు వద్దన్న ాద్దీ వాళ్ళ మనస్సు వాటివైపు మొగ్గు తుంది. వాళ్లతోపాటు మనం ఏ సర్టిఫికేట్‌కి వెళ్లకూడ దన్నావు. అంతమాత్రంచేత ఏం జరిగి ి? వాళ్ళకి నీకంటే ఎక్కువ తెలి


ఉన్నత ఆశయాలతో ఉత్తమ అభిరుచులతో పాఠకులను ప్రభావితం చేస్తున్న
మీ ప్రియతమ నవలా రచయిత్రి మాదిరెడ్డి సులోచన నూతన రచనల విడుదల!

★ ఈనాటి యువతరం ఆశలు, ఆశయాలు, ఆవేదనలు, ఆందోళనలను విశదీకరిస్తూ
★ స్వార్థపరుల ధనలాలసత్వం, కుళ్ళు, కుతంత్రాలను బట్టబయలు చేస్తూ
★ నూతన ఆలోచనలను ప్రేరేపించి ప్రతి ఇంటా, చదివిన ప్రతి ఒక్కరినీ చైతన్యవంతులను చేసే నవలలు

| | | | |
|---|---|---|---|
| మోహనరూప | 10.00 | లాహిరి | 10.00 |
| భార్యాకోపవతీ.... | 6.00 | గాజుబొమ్మలు | 7.50 |
| నెరజాణలు-మగధీరులు | 6.00 | అమ్మకానికో అబ్బాయి కొంటానికో కోమలి! | 6.00 |
| సంధ్యారాగం | 7.50 | అపరంజి | 7.50 |
| మరో ప్రేమకథ | 8.00 | పుణ్యపురుషులు | 6.00 |
| స్నేహప్రియ | 6.00 | ఇది నా దేశం | 6.00 |

ఈనాటి యువతరం ప్రతినిధి
కొమ్మూరి. వేణుగోపాలరావు కొత్త నవలలు

| | | | |
|---|---|---|---|
| రైలు వెళ్ళిపోయింది | 10.00 | హౌస్ సర్జన్ | 7.50 |
| మనిషికి ఏం కావాలి? | 7.50 | సూర్యుడు దిగిపోయాడు | 6.00 |




* ఈనాడు వెలువడుతున్న నవలలతో పోలి స్తే ఎక్కువ పేజీలతో తక్కువ వెలకు లభించేవి నవభారత్ ప్రచురణలే!
* ప్రతి బుక్‌స్టాల్‌లోనూ లభించును.

సుఖప్రదమైన దాంపత్యజీవితానికి
డా॥ సమరం
సెక్స్ - సైన్స్
4 భాగములు ఒక్కొక్కటి 7.50

నవభారత్ బుక్ హౌస్ :: ఏలూరు రోడ్డు, విజయవాడ-2





పింది! నవ్వుతూ భార్య నడుం చుట్టూ చేయి వేశాడు. "ఏదో ఆలోచనలలో వున్న పార్వతి ఆ చేయి తీసేయలేదు——

"ఏమిటి ఆలోచిస్తున్నావు?" అడిగాడు.

"ఏంలేదు. నాకేం అర్థం కావడంలేదు" నెమ్మదిగా అంది పార్వతి.

"పిచ్చి పార్వతీ లోకాన్ని చూడు. నీ నాలుగ్గోడల మధ్యా నీ రూల్సు. కాని బయట ప్రపంచంలో ఎలా? నీ పిల్లలకి గంతలుకట్టి పంపించకలవా బయటికి? యెన్నాళ్లు? ఎన్నేళ్లు? పెద్దల సినిమాలు పిల్లలు చూడకూడదన్నారు సరే. మరి పెద్దల సినిమా బొమ్మలు పత్రికల్లో, పోస్టర్లు రోడ్లమీద చూస్తున్నారు కదా? అవి 'ఏ' కాదా? అవి అనవసరంగా వాళ్లలో అర్థంకాని ఆలోచనలు రేకెత్తించవా? ఈ ప్రపంచం విస్తరించిన ప్రచార సాధనాలవల్ల బాలా కుంచించుకుపోయింది పార్వతీ! నీవు ఒక్కత్తెవీ వాటి ప్రభావంనుంచి నీ పిల్లల్ని రక్షించలేవు, అది జ్ఞాపకం వుంచుకో. ఇంట్లో చూడనివ్వని పుస్తకం పక్కింట్లో చూస్తారు. చూడకూడదన్న సినిమా గురించిన పోస్టర్లు దారి పొడుగునా చూస్తూ స్కూలుకి వెడతారు."

"కృష్ణా, అయితే వీళ్ళు నన్ను చూసి పిచ్చిదనుకుంటున్నారా? నా వెనక నవ్వుకుంటున్నారా? ఇందాకా బాబీ యెలా చూశాడో తెలుసా?" జారిపోతూవున్న నమ్మకాన్ని కూడ గట్టుకుంటున్న ప్రయత్నంలాగా వుంది పార్వతి కంఠస్వరం.

ఇన్నాళ్ళూ ఆమె వూహిస్తున్న వూహాలని సమూలంగా తోసేస్తున్నాయి కృష్ణమూర్తి మాటలు, పిల్లల మాటలు.

"నీ పిచ్చిగాని అమ్మా నాన్నా తలుపులు వేసుకోవడం పిల్లలకి సహజంగా తోచాలి గాని వింతగా తోచకూడదు! అతి జాగ్రత్తలు యిలా అనుమానాలకే దారితీస్తాయి. అంచేత" అంటూ పార్వతి ముఖంలోకి కొంటెగా చూశాడు కృష్ణమూర్తి.

"సరే! యింక తమరూ స్వేచ్ఛ ప్రకటించాలనేగా. ఏమయినాసరే తల్లితోపాటు తండ్రీ పిల్లలని రూపు దిద్దడంలో సాయపడాలి. నువ్వా పని చేయడంలేదు" నిష్ఠూరం ధ్వనిస్తూ అంది పార్వతి.

"నా పని నేను ఎప్పుడూ సూటిగా చేస్తూనే వున్నాను పార్వతీ....సూటి ప్రశ్నకి సూటి జవాబు. అంతేగాని నీలాగా ఎర్రబడిపోయి కసిరేస్తే లాభం లేదు."

"అందుకే కాబోలు పొయ్యి దగ్గర వున్న నాకంటే ఎర్రబడిపోయారు తమరు-నే వచ్చేసరికి" చెప్పింది పార్వతి.

కృష్ణమూర్తికి బేబీ మాట జ్ఞాపకం వచ్చింది. కాని భార్యకెలా చెప్తాడు?

"నీ కూతురీ కాలంపిల్ల. దానికి దాపరికాల్లేవు. నేను యింకా కాస్త పాతవాడినికదా! అందుకు ఎర్రబడ్డాను సరే——ఈపూట సినిమాకి?" మాట మార్చాడు.

"అందరూ అయితే ఏదయినా మంచి సినిమాకి వెడదాం."

"అంటే 'యు' అనా? బేబీ నడుగు చెపుతుంది" అన్నాడో లేదో అప్పుడే వస్తున్న బేబీ "డాడీ అది బోర్. ఎంతసేపూ వాన-తడిసిపోయి అసహ్యం....బోర్ పాటలు, బోర్ మనుషులు, బాగుండదు. మనం సత్యం శివాని కెడదాం డాడీ!" తండ్రి ఒళ్లోకి జేరేదే కాని పార్వతిని చూసి ఆగింది.

"అవి పెద్దవాళ్ళ సినిమాలు బేబీ. పిల్లల్ని వదలరు."

"లేదు నా ఫ్రెండ్ వెళ్ళింది. నేనూ చూడాలి" తండ్రికేసి చూస్తూ "డాడీ పెద్దాళ్ళ సినిమాలకీ పిల్లలు కూడా చూసేవాటికీ ఏం తేడా వుండదట బాబీ చెప్పాడు."

"ఏమని చెప్పాడు బాబీ?" అడక్కూడదనుకుంటూనే కుతూహలాన్ని అణచుకోలేక అడిగేశాడు కృష్ణమూర్తి.

"పెద్దవాళ్ళ సినిమాల్లో ముద్దు పెట్టుకుంటారట. చిన్నవాళ్లు చూసేవాటిలో చెట్ల వెనక దాక్కుని పెట్టుకుంటారట. 'యు' వాట్లలో గది తలుపులు వేసుకోగానే సీను మార్చేస్తారంట, కాని 'ఏ' వాటిలో గదిలో ప్రేమించుకోవడం చూపిస్తారంట. మరి...."

"చాలు బేబీ నువ్వెళ్ళరడీ అవు. దేనికో దానికి వెడదాంలే" కసిరింది పార్వతి.

"నేనా సర్కస్ సినిమాకి రాను! అంతే" అడుగులు తపతప వేస్తూ అక్కణ్నుంచి కదిలింది బేబీ.

పార్వతి నవ్వాపుకోలేక పోయింది—— కృష్ణమూర్తి ముఖంలోకి చూసి పగలబడి నవ్వడం ప్రారంభించింది. ఆమె నలాగే కౌగిట బిగిస్తూ——

"పిచ్చి పార్వతి కళ్ళ పొరలు యిప్పటికి వూడుతున్నాయి" అన్నాడు కృష్ణమూర్తి.

* * *

సాయంత్రం సినిమా——అది వేరే కథ! వెడదామనుకున్నదానికి టిక్కట్లు దొరక్క యింకో 'యు' దానికే వెళ్లారు——పార్వతీ కృష్ణమూర్తీ పిల్లల్ని తీసుకుని. సినిమా బ్రహ్మాండమైన రేప్‌తో ప్రారంభంఅయింది. "అలా బట్టలేసుకుంటే అంతే చేయాలి" అన్నాడు నెమ్మదిగా నాని.

"ష్! మమ్మీ చంపేస్తుంది. నోరు మూసుకో" అంతకంటే నెమ్మదిగా అన్నాడు బాబ్జీ. ఆ కేకలు, ఆ నేపథ్య సంగీతం, ఆ మనుషుల ముఖాలు చూసి తల్లి చేయి గట్టిగా పట్టుకుంటూ "మమ్మీ నాకు భయమేస్తోంది!" అంది వస్తూన్న దుఃఖాన్ని దిగమింగుకుందుకు తాపత్రయపడుతూ బేబీ.

ఆ మాట విని కిసుక్కున నవ్వాడు సావి.

మాట్లాడకుండా కూతుర్ని దగ్గరకు తీసుకుంటూ "ఏం జరిగిందమ్మా, అంతా నటనేభయంగా వుంటే కళ్ళు మూసకో" అంది పార్వతి.

"చచ్చిపోతుందా....?" భయంగా అడిగింది.

"చచ్చిపోదమ్మా" ఓర్పుగా సమాధానం చెప్పింది పార్వతి.

"కడుపొస్తుందా....?" బేబీ మళ్ళీ అడిగింది.

పార్వతి సమాధానం చెప్పలేదు.

"అలా చేస్తే పిల్లలు పుట్తారు.ఆ పిల్లల్ని కుప్పతొట్టిలో పారేస్తారు. వాళ్ల చచ్చిపోతారని చెప్పింది నా ఫ్రెండు. నాకు భయంగా వుంది మమ్మీ!" అప్పటికే—బేబీ ఏడ్చేయడం ప్రారంభించింది.

"కృష్ణా, నే వెళ్ళిపోతున్నా, వాళ్ళని తీసుకుని మప్వ రా" అంటూ చీకట్లో దారి తడుపుకుంటూ బేబీని తీసుకుని బ్రతుకుజీవుడా అంటూ బయట పడింది పార్వతి.

రాత్రి భర్త యింటికి వచ్చేదాకా పార్వతి మనస్సులో ఏవేవో ఆలోచనలు. "ఏమిటీ భీభత్సం? ఎవరికోసం యీ రేప్ సీనులు? ఎందుకీ ఆడదాని శరీరంమీద యింతటి అత్యాచారాలు?" ఏవేవిటో పిచ్చి ప్రశ్నలు.

"ఏం పార్వతీ, నిద్రపోలేదా!" లైటార్పి పక్కనే పడుకుంటూ అడిగాడు కృష్ణమూర్తి. "ఇంకా ఆ సినిమా గురించే ఆలోచిస్తున్నావా?" నడుంమీద చేయి వేస్తూ అడిగాడు.

"కృష్ణా!" అంటూ అతనివైపు తిరిగింది పార్వతి.

"తల్లితండ్రుల ప్రేమకి ఫలితంగా పుడతారు పిల్లలు. అంతేగాని ఈ సినిమాల్లో లాంటి రేప్ వల్ల కాదని ఎలా చెప్పాలి బేబీకి?" అడిగింది.

కృష్ణమూర్తికి సమాధానం దొరకలేదు. మౌనంగా వుండిపోయాడు.

"చూశావా? మీ మగవాళ్ళకి జీవితం ఎంత సులభమో! ఇదే ప్రశ్న బేబీ నిన్ను అడుగుతే మమ్మీ నడుగు అనేస్తావు! కాని మమ్మీ మటుకు? నే నిలాగే పుట్టానా? నే నందంగా పుట్టకపోతే పారేసేదానివా? అని అడిగే కన్న కూతురికి ఏం జవాబు చెప్తుంది ఆ మమ్మీ!" నిట్టూర్చింది పార్వతి.

"అందుకే తల్లి పిల్లలని ముందునుంచీ సరైన దారిలో వుంచాలనే తాపత్రయపడుతుంది. ఆ ఆరాటం మీకు పిల్లీగా కన్పిస్తుంది. విశాలంగా ఆలోచించలేని వ్యక్తి చేష్టల్లాగా అనిపిస్తుంది కృష్ణా. ఈ 'ఏ' కాదు అసలు ప్రశ్న. ఆ అవసరాలేమిటన్నది కాని...." కృష్ణమూర్తి కూడా నిట్టూర్చాడు బదులు చెప్పలేక....జీవితమే సమస్యలమయంగా వుంటే ఈ వినోదం దాన్నింకా విషమం చేస్తూంది కర్మ! అనుకున్నాడు. భార్యని దగ్గిరగా తీసుకుని కళ్ళు మూసుకున్నాడు.


మా శ్రేయోభిలాషులకు, ఖాతాదారులకు

దీపావళి శుభాకాంక్షలు

* భారతదేశంలో అన్నినగరాలలో మా బ్రాంచీలు కలవు
* సకాలంలో మీ సరుకులు భద్రంగా అందించటమే మా ధ్యేయం
* నేడే సంప్రదించండి

అస్సాం బెంగాల్ రోడ్‌వేస్ లిమిటెడ్

**ASSAM BENGAL ROADWAYS LTD.**

Regd. & H. O. :-
58, Khanna Market,
Tis Hazari, DELHI-6.
Phone: 2285 3
Telex: DLH 033

Grams :
'ROADKING'

Adm. Office :
6, Tiretta Bazaar Street,
CALCUTTA-700 012.
Ph. : 34-0598, 0122, 8458
Telex: CA-2246, Gram: Roadking

VIJAYAWADA Offices

9/71/3 Gular Moideen Street,
Kothapet Chowk,
VIJAYAWADA-1.
Phone: 7798

27-22-37 Hospital Road
Governorpet,
VIJAYAWADA-2.
Phone: 75291